స్వతంత్ర అభ్యర్థి జోరుగా ప్రచారం

హొళగుంద, అక్టోబర్:30(తెలుగు ప్రభ): హొళగుంద మండలం స్వతంత్ర అభ్యర్థిగా టిడిపి రెబల్ అభ్యర్థి ఈడిగ గోవిందు గౌడ్ ప్రచారంలో దూసుకుపోతున్నాడు. శుక్రవారం మండల కేంద్రంలోని మసీదుల దగ్గర ముస్లిం సోదరులకు పాంప్లెట్స్ పంచుతూ ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు.

Omkara Assets Reconstruction Pvt. Ltd.
సమోదిత కార్యాలయం: 9, ఎం.వి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ - 641607, ఫోన్ నెం: 04212921144, కార్పొరేట్ ఆఫీస్: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్కర్ మార్గ్, ఎల్.జి గద్రూ హౌస్, దాదర్ (వెస్ట్), ముంబాయి-400028, ఫోన్: 022-26544000/ 9167490977

(అనుబంధం-IV-A) (రూల్ 8(6) & 9(1) నిబంధన చూడుము — ఇ-వేలం తేది : 26.11.2026

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) కు సంబంధించి చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

నోటీసు ద్వారా ప్రత్యేకించి ఈ క్రింది తెల్పిన రుణగ్రహీత (లు) / సహరుణగ్రహీతలు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్ క్రెడిటార్‌కు తనఖా/ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి మరియు చరాస్తులను మెస్సర్స్ డిబివిస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతిక స్వాధీనం చేసుకోబడినవి. ది లక్ష్మీ విలాస్ బ్యాంక్ లిమిటెడ్ (ప్రస్తుత డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్) 30.11.2023 నాటి అస్సైన్‌మెంట్ అగ్రిమెంట్ ఒప్పందం ప్రకారం దిగువ తెల్పిన రుణగ్రహీత (లు) /సహరుణగ్రహీత(లు) కు చెందిన రుణాన్ని కంపెనీల చట్టం 1956 లోని నిబంధనల క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాతో నమోదై ఎన్‌బికార్పొరేట్ అయిన కంపెనీ మెస్సర్స్ ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఒఎఆర్‌సిపిఎల్) మరియు రిజిస్టర్డ్ కార్యాలయం 9, ఎం.వి.నగర్, 1వ వీధి, కొంగునగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్- 641607 మరియు కార్పొరేట్ కార్యాలయం కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్కర్ మార్గ్, ఆర్.కె. గద్రూ హౌస్, దాదర్ (వెస్ట్), ముంబాయి-400028 మరియు ఓంకార ఏఏస్ -07/2023-24 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న కంపెనీకి అస్సైన్ చేసినారు.

తదుపరిగా సెక్యూర్డ్ క్రెడిటార్‌గా అధీకృత అధికారి ద్వారా సెక్యూర్డ్ అస్తి (ఆ)లను భౌతిక స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ క్రింది తెల్పిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు తనఖాదారు(లు) ల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ నెందిన ఈ క్రింది తెల్పిన బకాయిలను మరియు వాటిపై వడ్డీ మరియు ఖర్చులను మొత్తం "ఏమైనచో ఎలా ఉండో", "ఏది ఎలా ఉందో" మరియు "ఏమైనచో ఎలా ఉండో అది అలానే" ప్రాతిపదికన ఈ క్రింది తెల్పిన తేదీన నాటికి సెక్యూర్డ్ ఆస్తులను అమ్మబడును. రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము (ఇఎండి) మరియు ఇతర వివరములు ఈ క్రింది తెలియజేసినారు.

డిమాండ్ నోటీస్ తేది: 11.09.2019	స్వాధీనత తేది: 12.11.2020	పెంపరల విలువ
రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు	రావలసిన బకాయిలు రూ.లలో	రూ.20,000/-
బక్కి మాధుర్ అండ్ సంబశివుడు	31.10.2026 నాటికి రూ.18074078/- (ఒక కోటి ఎనభై లక్షల డెబ్భై నాలుగు వేల డెబ్భై ఎనిమిది రూపాయలు మాత్రమే)	తనిఖీ తేది & సమయం: 16-11-2026
రిజర్వు ధర: రూ.1305000/- ఇఎండి: రూ.130500/-		

అస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రీ, రాయవంపి దూరల్, పాతుంపేట పంచాయితీ, వైశ్నవ నగర్ పరిధిలోని మితేత ఫార్మేషంలోని, రెండవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నంబర్ ఎస్-3, విస్తీర్ణం కార్పెట్ ఏరియా ఇది 800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది.ఎస్.నెం.38/1లో. మొత్తం 14 చదరాల 17 సెంట్ల విస్తీర్ణంలో ఉన్నదానిలో రూపాయలు మూడవ వంతు యాజమాన్యంలో కలదు. ఇటు నెం: 1 – 205.5 చదరపు గజాలు గల ఫ్లాట్ నంబర్ 19, మరియు ఇటు నెం 2 – 203.65 చదరపు గజాలు గల ఫ్లాట్ నంబర్ 21, మొత్తం 2 ఇటులలో 409.15 చదరపు గజాల ఖాళీ స్థలం.

అస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, దివాచేరువు గ్రామ పంచాయతీ పరిధిలోని పాత్రిక్ష, హిల్ కాలనీలో ఫ్లాట్ నం.73/5, ఫ్లాట్ నం.4-339/13, ఎస్.నం.507/2, నవ్య పాయి రిజిస్ట్రీలోని, మూడవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నంబర్ ఎ-3, విస్తీర్ణం కార్పెట్ ఏరియా ఇది 800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది.ఎస్.నెం.507/1, ఫ్లాట్ నం. 17లో మొత్తం 342 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నదానిలో అవిభాజ్య అవిభక్త వాటాలో సగభాగం (సగం) అనగా 34.22 చదరపు గజాల స్థలంతో పాటు, 650 చదరపు అడుగుల విస్తీర్ణం గల పైనా ఫ్లాట్ ఈ అస్తి వి, వాసు బాబు తండ్రి అప్పయ్యమ్మ చెందినది.	రిజర్వు ధర: రూ.1387000/- ఇఎండి: రూ.138700/- తనిఖీ తేది & సమయం: 16-11-2026

ఇఎండి చెల్లింపు మరియు బిడ్ ఫారం దాఖలుకు ఆఖరు తేది: 25.11.2026న సా.6.00 గం.ల వరకు

వేలం తేది మరియు సమయం: తేది: 26.11.2026 మరియు సమయం: ఉ. 03.00 – సా.5.00 గం.ల వరకు

షరతులు & నిబంధనలు: 1. వేలం ఒఎఆర్‌సిపిఎల్ యొక్క అధీకృత సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ ఆర్క ఎమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్" ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకాల యొక్క షరతులు మరియు నిబంధనలు కలిగి ఉన్న ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ మెస్సైట్ www.auctionbazaar.com లో లభిస్తుంది. సేల్స్ సపోర్ట్ హ్యాండ్‌లైన్ నెం. / మొబైల్ నెం.8370969696, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి contact@auctionbazaar.com/support @auctionbazaar.com, సంబంధిత వ్యక్తి : శ్రీమతి ఎం. కిరణ్మయి, మొబైల్ నెం. 7997043999, ఇ-మెయిల్- kiran@auctionbazaar.com. 2. బయానా డాఖలు చేసి లాగిన్ ఐడి & పాస్‌వర్డ్, అప్‌లోడింగ్ రేటా, బిడ్ డాఖలు ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలగు వాటిలో సహాయం అందరూ రుణగ్రహీతకు మరియు ప్రజలకు అందుబాటులోని సోర్సు ఆఫీసర్ / మొబైల్ నెం. 8370969696, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి contact@auctionbazaar. com/support@auctionbazaar.com, సంబంధిత వ్యక్తి : శ్రీమతి ఎం. కిరణ్మయి, మొబైల్ నెం. 7997043999, ఇ-మెయిల్- kiran@auctionbazaar.com. 3. ఆస్తికి సంబంధించిన విచారణ కోసం లేదా ఆస్తి షెడ్యూల్ తనిఖీ కోసం ఆసక్తి గల వారు సంబంధిత అధీకృత అధికారి- శ్రీ షకీల్ నిపాని, మొబైల్ నెం.- +91-9167490977, ఇ-మెయిల్; shakil.nipani @omkaraarc.com లేదా పై చిరునామాలో పని రోజులలో ఆఫీస్ వేళలలో సంప్రదించవచ్చును. 4. అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానం మేరకు పై పట్టికలో తెల్పిన విధంగా మినహా ఏదేని ఆస్తిపై ఎటువంటి తెలియని రుణభారములు లేవు. 5. బిడ్డు డాఖలు చేసే పాటదారులందరూ ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు చదువుకొని అర్థం చేసుకుని వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. తదుపరి సంబంధిత పార్టీ వ్యాపార లావాదేవీల నిబంధనల ప్రకారం ఇన్‌సాల్వెన్సీ & బ్యాంకిరప్టీ కోడ్, 2016లోని సెక్షన్ 29A సూత్రికి అనుగుణంగా పాల్గొన్నారని కూడా భావించబడును. కాగోరు పాటదారులు ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంకిరప్టీ కోడ్ 2016 సెక్షన్ 29A క్రింద బిడ్‌తో పాటు డిక్లరేషన్ పాదించి ఇవ్వవలసి ఉంటుంది, అలా చేయని నందర్భంలో మొత్తం స్వాధీనం చేసుకోబడును. **అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు హోమీ గల రుణదాత యొక్క వెబ్‌సైట్ అనగా http://omkaraarc.com/auction.php లో ఇవ్వబడిన లింక్‌ను క్లిక్ చేయవలెను.**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద అమ్మకం కోసం చట్టబద్ధమైన ప్రకటన. న్యూయు మరియు అస్తులలో పాటు పైన తెల్పిన నిజంగా రావలసిన బకాయిలు చెల్లిస్తూ తామ కోరుకుంటూ ఆస్తులు విడిపించుకోమని సలహాతో పైన తెల్పిన తేదీ మరియు సమయంలో బహిరంగ వేలం ద్వారా అమ్మకం నిర్వహించుట గురించి వారికి తెలియజేస్తూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూల్ 8(6) & 9(1) క్రింద మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని నిబంధనల క్రింద పైన తెల్పిన రుణ ఖాతా యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు కు మువ్వై (15) రోజుల తప్పనిసరి నోటీసుగా కూడా ఈ నోటీసు ఉంటుంది. చెల్లింపు చేయని సందర్భంలో అస్తి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002లోని రూల్ 8(5) క్రింద నిర్ణయించిన విధంగా ఏ పద్ధతి ద్వారా సైనా విక్రయించే విచక్షణ అధీకృత అధికారి / సెక్యూర్డ్ క్రెడిటార్‌కు కలిగి ఉంటుంది.

ప్రదేశం: తూర్పు గోదావరి — సం/- అధీకృత అధికారి, ఓంకార అసెట్స్ రికన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్
తేది: 31-10-2026 (ఓంకార ఏఏస్ 07/2023-24 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ వ్యవహరిస్తున్నారు)

పోలింగ్ కేంద్రాల్ని సందర్శించిన పోలీస్ అధికారులు

సిబ్బందికి సూచనలు జారీ చేసిన సీపీ బగ్గీ



విశాఖపట్నం, అక్టోబర్ 30 (తెలుగు ప్రభ): నగరంలోని మహారాణిపేట పోలీసుల బృందం ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల్ని అధికారులు పరిశీలించారు. విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్గీ, డీసీపీ మణికంఠ, ఈస్ట్ ఏసీపీ లక్ష్మణ మూర్తి, సీఐ జి.గోవిందరావు తదితరులు స్టేషన్ పరిధిలోని హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్ని సందర్శించి, తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో అందుబాట్లో ఉన్న సౌకర్యాల్ని పరిశీలించారు. జీవీఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ఎన్నికల బందోబస్తు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై సీపీ సూచనలు జారీ చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్నీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల సమయంలో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టి, శాంతిభద్రతల్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని స్థానిక సీఐ గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే

విశాఖలో భారీగా చేరికలు



..విశాఖపట్నం, అక్టోబర్ 30 (తెలుగుప్రభ):మాజీ ఎమ్మెల్యే బదుకొండ అప్పలనాయుడు, తన అనుచర వర్గంతో టిడిపిలో చేరారు. శుక్రవారం రాంనగర్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అప్పలనాయుడితో పాటు విజయనగరం జిల్లా మాజీ ఎంపీపీ చిక్కాల సాంబశివరావు, పలువురు జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, సుమారు 50 మంది అనుచరులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ సిద్ధాంతాలు, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విజన్, యువనేత నారా లోకేష్ ఆలోచనలకు ఆకర్షితులై అప్పలనాయుడు పార్టీలో చేరారని అన్నారు. ఆయన చేరిక పార్టీకి మరింత బలం చేకూరుస్తుందన్నారు. ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ అప్పల నాయుడు టీడీపీలో చేరడం శుభ పరిణామమన్నారు. విజయనగరం ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆయన టీడీపీలో చేరారని తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, పారిశ్రామికవాడల అభివృద్ధితో ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అప్పల నాయుడు నాయకత్వంలో నెల్లిమర్ల నియోజకవర్గంతో పాటు విజయనగరం జిల్లాలో టీడీపీ మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల పరిశీలకుడు ఎం.ఏ. షరీఫ్ మాట్లాడుతూ అప్పల నాయుడు టీడీపీలో చేరడం ఉత్తరాంధ్రలో పార్టీకి మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో కూటమికే ఓటు అడిగే హక్కు ఉందని పేర్కొన్నారు. విశాఖను అంతర్జాతీయ స్థాయిలో నంబర్‌వన్ నగరంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్ మాట్లాడుతూ సర్పంచ్ స్థాయి నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం బడుకొండ అప్పలనాయుడికి ఉందన్నారు. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు పార్టీలో చేరగా, ఇప్పుడు అప్పలనాయుడు చేరికతో విజయనగరం జిల్లాలో టీడీపీ మరింత బలమైన, ఎదురులేని శక్తిగా అవతరిస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంపై విశాఖ ప్రజలు అసంతృప్తితో ఉన్నారు

ప్రచారంలో వైసీపీ మేయర్ అభ్యర్థి వరుదు కళ్యాణి



విశాఖపట్నం, అక్టోబర్ 30 (తెలుగు ప్రభ): కూటమి ప్రభుత్వ పాలనపై విశాఖ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వైసీపీ మేయర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. శుక్రవారం దక్షిణ నియోజకవర్గంలోని 35, 36, 37 వార్డుల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరుదు కళ్యాణి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. మహిళలకు చేయూత, నిరుద్యోగ భృతి, కొత్త పింఛన్ల మంజూరు వంటి హామీలపై పూర్తిగా లేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు. ప్రభుత్వ, ప్రజల భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించిన ఆమె.. ప్రజల ఆస్తులను, ప్రభుత్వ భూములను కాపాడాలంటే వైసీపీని గెలిపించాలని కోరారు. నిత్యావసర ధరల పెరుగుదలతో సామాన్య, మధ్యతర గతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తాను మేయర్‌గా ఎన్నికైతే డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. స్వర్ణకారుల సామాజిక భవనానికి నిధులు మంజూరు చేయించడంతో పాటు కామాక్షి అమ్మవారి ఆలయ నిర్మాణానికి జీవీఎంసీ తరపున స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పారదర్శకమైన పాలన అందిస్తానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోయే సాధారణ ఎన్నికలకు తొలి అడుగులాంటివని పేర్కొన్న వరుదు కళ్యాణి.. విశాఖ అభివృద్ధి కోసం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను మేయర్‌గా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, 35వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి పేదగాడ బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 1న పోలింగ్ నేపథ్యంలో సెలవు

పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు కూడా అక్టోబర్ 31, నవంబర్ 1న సెలవు

ప్రైవేట్ సంస్థల ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలి

విశాఖ కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్

విశాఖపట్నం, అక్టోబర్ 30 (తెలుగు ప్రభ): జీవీఎంసీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లలో భాగంగా నవంబర్ 1న జీవీఎంసీ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సెలవు ప్రకటించినట్టు విశాఖ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు పోలింగ్‌కు ముందు రోజు, పోలింగ్ రోజున అనగా ఈ నెల 31న, నవంబర్ 1న కూడా సెలవు ఉంటుందని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాలుగా గుర్తించిన సంస్థల్లో ఓట్ల లెక్కింపు రోజున అనగా నవంబర్ 3న కూడా సెలవు ఉంటుందని స్పష్టం చేశారు.

ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలి

ప్రైవేట్ సంస్థలు, వాణిజ్య, పారిశ్రామిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు నవంబర్ 1న వేతనంతో కూడిన సెలవు ప్రకటించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని కలెక్టర్ సూచించారు. పూర్తి రోజు సెలవు ఇవ్వడం సాధ్యం కాని పక్షంలో ఓటు వేసేందుకు కనీసం మూడు గంటల పాటు విధుల నుంచి వెసులుబాటు కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, ఎంసీసీ నిబంధనల్ని అంతా పాటించాలని కలెక్టర్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎన్నికల కోసం భారీ పోలీస్ బందోబస్తు

నవంబర్ 1న పోలింగ్.. 3న కౌంటింగ్

విశాఖపట్నం, అక్టోబర్ 30 (అక్టోబర్ 30):పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు నగర పోలీస్ యంత్రాంగం భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. నవంబర్ 1న పోలింగ్, 3న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నగరంలోని 744 పోలింగ్ లొకేషన్లలో 1,877 పోలింగ్ స్టేషన్ల వద్ద 4,500 మందికి పైగా పోలీసు, సహాయక సిబ్బందిని మోహరించనున్నారు. ఇందులో సుమారు 3 వేల మంది నగర పోలీసులు, ఏపీఎస్పీకి చెందిన 10 ప్లాటూన్లు, 600 మంది వాలంటీర్లు, 100 మంది మాజీ రక్షణ సిబ్బంది ఉన్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు 177 రూట్ మొబైల్ వాహనాలు, 50 స్ట్రైకింగ్ ఫోర్స్, 15 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచారు. హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్‌లు, కార్డన్ సెర్చ్‌లు నిర్వహించడంతో పాటు లాడ్జీలు, హోటళ్లలో తనిఖీలు ముమ్మరం చేశారు. నగరంలోని 693 లైసెన్స్‌డ్ ఆయుధాల్లో 690 ఇప్పటికే పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయించారు. రౌడీషీటర్లు, పాత నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగుతోంది.

ప్రచార గడువు ముగిసిన తర్వాత కఠిన నిబంధనలు

ఈ నెల 30న సాయంత్రం 5 గంటలకు బహిరంగ ప్రచారం ముగియనున్న నేపథ్యంలో ఆ తర్వాత సభలు, ఊరేగింపులు, లౌడ్‌స్పీకర్ల వినియోగం, గుంపులుగా ప్రచారం నిర్వహించరాదని సీపీ హెచ్చరించారు. బయటి ప్రాంతాల రాజకీయ నాయకులు, కార్యకర్తలు నగరాన్ని విడిచి వెళ్లాలని సూచించారు. నగదు, మద్యం పంపిణీ, ఓటర్లను బెదిరించడం, దొంగ ఓట్లు, బూత్ ఆక్రమణ, ఆయుధాల ప్రదర్శన, సోషల్ మీడియాలో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కౌంటింగ్ అనంతరం కూడా పోలీసుల అనుమతి లేకుండా విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిర్వహించరాదన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సీపీ కోరారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం సీపీ 7995095799, పోలీస్ కంట్రోల్ రూమ్ 08912565454, అత్యవసర సహాయం కోసం 112ను సంప్రదించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) రూల్ 8-(1)

దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద **IIFL హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో ఇండియా ఇన్ఫోలైన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది) (IIFL-HFL) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 కలిపి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలకు మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి యొక్క బహిరంగ వేలం/ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం కొరకు స్వాధీనం చేసుకోవడం జరిగింది. రుణగ్రహీత మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించరాదని, ఇందుమూలంగా హెచ్చరించడమైనది. రుణగ్రహీత **"IIFL HFL"** యొక్క బకాయిలను అస్తి ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి, అమ్మకం లేదా ఖరీదు లేదా ఉద్దేశించిన తేదీకి ముందు ఏ సమయంలోనైనా క్లియర్ చేస్తే, సెక్యూర్డ్ అస్తులను **"IIFL HFL"** విక్రయించదు లేదా ఖరీదు చేయదు మరియు సెక్యూర్డ్ అస్తుల ఖరీదు లేదా అమ్మకం కొరకు **"IIFL HFL"** తదుపరి చర్య తీసుకోదు.

రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత (లు) పేరు	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ	రావల్సిన బకాయి మొత్తం (రూ.)	డిమాండ్ నోటీస్ తేది	స్వాధీనత తేది
మెస్ తడికమ్మ మరియమ్మ (శ్రీ తడికమ్మ రాజులు మరియమ్మ మిల్క్ డైరీ ఫామ్ (ప్రాస్పెక్ట్ నెం. IL10675670)	ప్లాట్ నెం.7-7/84, సర్వే నెం:105-2D, రామవరంపాడు గ్రామం, చింతలపూడి మండలం, పశ్చిమగోదావరి జిల్లా,ఆంధ్ర ప్రదేశ్, 534460 లోనియవస్తి. విస్తీర్ణం (ప.అ.లలో) ఆస్తి రకం: ఎగ్జిస్టింగ్ ఆస్తి రిజిస్టర్డ్ ఆస్తి సరిహద్దులు: ఉత్తరం - ల్యాండ్‌ఓనర్, తూర్పు - తడికమ్మ రాజు దక్షిణం: తడికమ్మ వెంకటేష్, పడమర: తూర్పు రోడ్ పదుర: ఉమ్మడి సుదీర్	రూ. 431071/- (రూపాయలు నాలుగు లక్షల ముప్పై ఒక్క వేల ఒక్క రూపాయలు మాత్రమే)	10-02-2026	27-10-2026
మెస్ మైనా చంద్రుడు మెస్ రాఘవ దీపమత శ్రీ రాఘవ వంశీ మైనా మిల్క్ డైరీ ఫామ్ (ప్రాస్పెక్ట్ నెం. IL10684293)	ఇ.నెం.6-83, సర్వే నెం. 105/2D, రాఘవపురంగ్రామం, చింతలపూడి మండలం, పశ్చిమ గోదావరి, పిన్ 534460 లోని యావస్తి. విస్తీర్ణం (ఎ.అ.లలో) ఆస్తి రకం: పెరియా విస్తీర్ణం, ఆస్తి విస్తీర్ణం: 1080 చదరపుడు: ఉత్తరం: గుండం యోసేపు, దక్షిణం: గుండం యోసేపు తూర్పు: పంచాయితీ రోడ్, పడమర: వెన్నంపల్లి పోతయ్య	రూ.536353/- (రూపాయలు ఐదు లక్షల ముప్పై ఆరు వేల మూడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే)	05-01-2026	27-10-2026

తదుపరి వివరాల కొరకు **బ్రాంచ్ కార్యాలయం:** కార్యాలయం: 2-1-25, ఇంటిగొప్ప కల్యాణ మండపం, నందిమొమ్మ సెంటర్ ఎదురుగా, రోడ్, తాచేపల్లిగూడెం-534101, ఆంధ్రప్రదేశ్ లేదా **కార్పొరేట్ కార్యాలయం:** ప్లాట్ నం.98, ఫేజ్-IV, ఉద్యోగ్ విహార్, గుర్గావ్, హర్యానా వద్ద అధీకృత అధికారిని సంప్